# లీడర్లను వివేక్ డబ్బుతో కొంటున్నడు..



భీమారం : పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న విప్ బాల్క సుమన్

- కానీ ప్రజలంతా నేను చేసిన అభివృద్ధి వైపే ఉన్నారు..
- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్

భీమారం, నవంబర్ 19 : చెన్నూర్‌లో వివేక్ అరస్ పాడుతూ లీడర్లను కొంటున్నాడనీ, కానీ ప్రజలందరూ నేను చేసిన అభివృద్ధి వైపే ఉన్నారని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ అన్నారు. సోమవారం రాత్రి వరకు మద్దికల్, ఎల్‌బీపేట్, కొత్తపల్లి, ఆరెపల్లి, పోతన్‌పల్లితో పాటు భీమారం మండల కేంద్రంలో పార్టీ కార్యలయన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాలకు తిరిగి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నీ తండ్రి కాక వెంకటస్వామి, మీ అన్న వినోద్, నువ్వు వివేక్ ఎం అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. ఇక్కడ మా ప్రజల ఓట్లతో సంపాదించి దేశ విదేశాల్లో నీ కంపెనీలు పెట్టావన్నారు. ఇప్పటికైనా ప్రజలు అభివృద్ధి వైపే మొగ్గు చూపుతున్నారని తెలిపారు. వేల కోట్ల డబ్బులు ఎక్కడ పడితే అక్కడే దొరుకుతున్నాయని ప్రజలు కూడా గమనిస్తున్నారని తెలి



చెన్నూర్ రూరల్ : వెంకంపేటలో ప్రచారంలో పాల్గొన్న సర్పంచులు, నాయకులు

పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రాయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు గద్దెరాంరెడ్డి, కొడిపే సమ్మయ్య, గోదారి తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సరోత్తం రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తాని మల్లన్న, ఆత్కూరి రాము, మాజీ సర్పంచ్ వీరాయ్య, జనంపల్లి సమ్మయ్య, కలగూర రమేశ్, కలగూర లింగయ్య తదిరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి : మాజీ మంత్రి బోడ జనార్దన్**

జైపూర్, నవంబర్ 19: ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మరింత అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌ను గెలిపించాలని మాజీ మంత్రి బోడ జనార్దన్ తెలిపారు. ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి మండలంలోని ఇందారం, టేకుమట్ల, శెట్‌పల్లి, బెజ్జాల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి గడప గడపకూ తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏర్పాటు తరువాత జరిగిన అభివృద్ధిని, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి వచ్చిన పలువురికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వేర్వేరుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో జడ్పీటీసీ మేడి సునీత, ఎంపీపీ గోదారి రమాదేవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్మూరి అరవిందరావు, సీనియర్ నాయకులు

ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న తుంతుంగ వాగు పైన బ్రిడ్జి నిర్మాణ సమస్యను పరిష్కరించిన ఘనత బాల్క సుమన్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎరినాగుల ఓదెలు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముల్కల్ల శశిపాల్ రెడి, యూత్ అధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్, సర్పంచ్ పడాల రాజుబాయి, ఎంపీటీసీ మారిశెట్టి



జైపూర్ : నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి బోడ జనార్దన్

రిక్కుల మధూకర్‌రెడ్డి, పాలమాకులు సురేందర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

**చెన్నూర్‌లో ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం**

చెన్నూర్, నవంబర్ 19: చెన్నూర్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. చెన్నూర్ పట్టణంలోని 15వ వార్డుల్లోని విశ్వకర్మ కల్యాణ మండపం ఏరియా, చర్చిరోడ్డు, పాత కరెంటు కార్యాలయం ఏరియా, ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరో సారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ప్రచారంలో భాగంగా పలు కాలనీల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు కమ్మల శ్రీనివాస్, జోడు శంకర్, జగన్నాథుల శ్రీను, తుమ్మ రమేశ్, దోమకొండ అనిల్, రేవెల్లి మహేశ్, వేల్పుల సుధాకర్, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఖాజా ఖంరొద్దీన్, మానికరౌతు శంకర్, రుద్రభట్ల సంతోష్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, జాడి తిరుపతి, పెండ్యాల లక్ష్మణ్, మేడ సురేశ్‌రెడ్డి, వేముల మహేందర్, నెన్నల భీమయ్య, ఖలీల్, ఇసాక్, కొప్పుల రవి, కొప్పుల ప్రభాకర్, నయాబ్, ఆరీఫ్, తగరం అశోక్, తలారి మురళి, రామడుగు విష్ణు, కోమటిపల్లి రమేశ్, మనిశెట్టి శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో మహిళలున్నారు.

**బాల్క సుమన్ గెలుపుతోనే అభివృద్ధి : ఎంపీపీ మంత్రి సురేఖ**

కోటపల్లి, నవంబర్ 15 : చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి బాల్క సుమన్‌తోనే సాధ్యమని, మళ్లీ గెలిపించాలని కోటపల్లి ఎంపీపీ మంత్రి సురేఖ అన్నారు. మండలంలోని సర్వాయిపేటలో ఎంపీపీ మంత్రి సురేఖ, వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస్ రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బైస ప్రభాకర్, సర్పంచ్‌లు. నాయకుల ఆధ్వర్యంలో వెంచపల్లిలో ప్రచారం చేశారు. ఎన్నో

తిరుపతి, నాయకులు గట్టాగౌడ్, పడాల సతీశ్, పిల్లి సమ్మయ్య, మంత్రి రామయ్య, ఆసంపల్లి సంపత్ పాల్గొన్నారు.

**చెన్నూర్ మండలంలో..**

చెన్నూర్ రూరల్, నవంబర్ 19: మండలంలోని వెంకంపేట, నారాయణ పూర్, రాగిపేట, చెల్లాయిపేట, తదితర గ్రామాల్లో సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, మళ్లీ బీఆర్ఎస్‌నే గెలిపించాలని కోరారు. బాల్క సుమన్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నాగాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ బండారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బుర్ర రాకేశ్ గౌడ్, పాగె రాజమల్లు, చెడెంక పున్నం, డెబ్బ రవీందర్, తోట మధూకర్, నాయకులు అయిత సురేశ్‌రెడ్డి, తాళ్లపెల్లి కిరణ్ గౌడ్, అన్నల తిరుపతి, కొత్తపల్లి వెంకటేశ్, పెద్దింటి రాజన్న, పోలు రవీందర్ గౌడ్, ముత్యాల సంపత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రగతి ప్రస్థానంతో ఎన్నికల ప్రచారం.**



మందమర్రి : చెన్నూర్ ప్రగతి ప్రస్థానం పుస్తకంతో అభివృద్ధిని వివరిస్తున్ననాయకులు

మందమర్రి, నవంబర్ 19: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు ఒకటవ జోన్ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి పై విడుదల చేసిన చెన్నూర్ ప్రగతి ప్రస్థానం పుస్తకంతో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి పనులను వివరిస్తూ బాల్క సుమన్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు నాయకులు సాదుల విద్యాసాగర్, శేఖర్, మొండి, మహిళా నాయకురాళ్లు సుమలత, రాజేశ్వరి, ప్రియ, నాగమణి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



కోటపల్లి : వెంచపల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



చెన్నూర్‌రూరల్ : నాగాపూర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్ బండారి సత్యనారాయణ

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాల్క సుమన్

రామకృష్ణాపూర్, నవంబర్19: చెన్నూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేరికలు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ప్రచారంలో భాగంగా ఆదివారం శేషుపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి బాల్క సుమన్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, నాయకులు అందుగుల శ్రీనివాస్, దొంతుల రఘు, దొంతుల రాజేందర్, మురళి, ఎస్. శ్యామల పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి

మందమర్రి, నవంబర్ 19: బీఆర్ఎస్ పార్టీ పై ఇతర పార్టీల నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని బీఆర్ఎస్ చెన్నూర్ నియోజక వర్గం అభ్యర్థి, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పిలుపు నిచ్చారు. మందమర్రి పట్టణంలోని బీఆర్ఎస్ బీ1 కార్యాలయం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కాంగ్రెస్, బీజేపీ నాయకులు పని గట్టుకుని తప్పుడు ఆరోపణలు, ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించి లబ్ధిపొందడానికి కుట్ర పన్నుతున్నాయని ఆయన ఆరోపించారు. 60 ఏండ్లలో సాధ్యం కాని అభివృద్ధి బీఆర్ఎస్ సర్కారు పదేండ్లలో చేసిందని ప్రజలకు వివరించాలని సూచించారు. చెన్నూర్ ప్రగతి ప్రస్థానం పుస్తకాలను ప్రజలకు పంపిణీ చేయాలని సూచించారు. ఈ నెల 22న స్థానిక సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో బీఆర్ఎస్ యువత విభాగం సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్, పట్టణ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్, టీబీజేకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, నాయకులు ఓ.రాజశేఖర్, బండారు సూరిబాబు, మద్ది శంకర్, రాం వేణు, మేడిపల్లి మల్లేశ్, ముస్తఫా, తోట సురేందర్, భట్టు రాజ్‌కుమార్, దాసరి రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

**భీమారంలో టీ స్టాల్ ప్రారంభం**

భీమారం, నవంబర్ 19 : మండల కేంద్రంలోని స్థానిక ఆవుడం క్రాస్ రోడ్డు సమీపంలో ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ టీ స్టాల్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా రాజ్ కుమార్ నాయక్, మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్ కుమార్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు చింతం తిరుపతి, భూక్యా రాజు నాయక్, భూక్య రాజేశ్ నాయక్, వడ్డ కొండ పవన్, కలగూర రమేశ్, బబ్లు, దాసరి మణిదీపక్ పాల్గొన్నారు.

## బాల్క సుమన్‌కు గౌడ కులస్తుల మద్దతు



బాల్క సుమన్‌కు మద్దతుగా తీర్మానం చేస్తున్న ఆస్నాద్ గౌడకులస్తులు

చెన్నూర్ రూరల్, నవంబర్ 19: చెన్నూర్ మండలంలోని ఆస్నాద్ గ్రామంలో గౌడ కులస్తులంతా మాజీ జడ్పీటీసీ బెల్లంకొండ కరుణాసాగర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు తీర్మానం చేశారని చెన్నూర్ ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్ రెడ్డి తెలిపారు. ఆస్నాద్ గ్రామపంచాయతీలో సుమారుగా 160 గీతాకార్మిక కుటుంబాలు ఒక్కటై బాల్క సుమన్‌ను రెండవ సారి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతంలో గీతాకార్మికులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ సర్కారు వచ్చాక పింఛన్లు, బీమా, వృత్తి పన్నును మాఫీ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రత్న సమ్మిరెడ్డి, ఎంపీటీసీ ఇనగంటి వసంత, ఉప సర్పంచ్ నస్కూరి శ్రీనివాస్ నాయకులు ఇనగంటి వెంకటేశ్వర్ రావు ఆస్నాద్ గౌడ కులస్తులు తదితరులున్నారు.